# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, ఫిబ్రవరి 2, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడే బీసీ రాజకీయ యుద్ధభేరి

హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానం వేదికగా బీసీ ల సమ్మేళనం

లక్షకు పైగా జనసమీకరణకు కసరత్తు

పాల్గొనున్న డిఎంకె, ఆర్జెడి, సమాజ్‌వాదీ పార్టీ,

బిజెపి ఎంపిలు.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

రెడ్డి రాజ్యంలో బీసీ లు ఏకమయ్యేనా?

2లో







**బడ్జెట్ ఆదాయం (రూ.కోట్లలో)**

| | |
|---|---|
| మొత్తం ఆదాయం | 50,65,345 |
| రెవెన్యూ ఆదాయం | 34,20,409 |
| మూలధన ఆదాయం | 16,44,936 |
| రుణ వసూళ్లు | 29,000 |
| ఇతర ఆదాయం | 47,000 |
| అప్పులు,ఇతర రుణాలు | 15,68,936 |

**బడ్జెట్ వ్యయం (రూ.కోట్లలో)**

| | |
|---|---|
| మొత్తం వ్యయం | 50,65,345 |
| రెవెన్యూ వ్యయం | 39,44,255 |
| వడ్డీ చెల్లింపులు | 12,76,338 |
| గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ | 4,27,192 |
| మూలధన వ్యయం | 11,21,090 |
| రెవెన్యూలోటు | 5,23,846 |
| ద్రవ్యలోటు | 5,68,936 |

# రూ.50 లక్షల కోట్లు దాటిన నిర్మలమ్మ పద్దు

## స్వల్పకాలిక, దీర్ఘకాల లక్ష్యాల దిశలో కేంద్ర బడ్జెట్

**పరిమితుల మధ్యనే**

**అందరినీ మెప్పించే యత్నం**

**60 ఏళ్లు దాటిన వారికి**

**బ్యాంకు వడ్డీపై పన్ను మినహాయింపు**

**ఎన్నికలు జరగబోయే బిహార్‌కు పెద్దపీట**

**దిల్లీ :** ప్రపంచవ్యాప్త ఆర్థిక సవాళ్లు.. అన్నివర్గాల ప్రజల నుంచి పెద్దఎత్తున ఆకాంక్షలు.. స్వయానా ప్రధాని నరేంద్రమోదీ పదేపదే చెబుతున్న వికసిత భారత్ లక్ష్యాలు.. అధికార ఎన్డీయే కూటమి మిత్రపక్షాల వినతులు.. ఇన్నింటి నడుమ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒడుపుగా వ్యవహరించారు. వేతనజీవుల్లో ఎక్కువమంది ఆదాయ పన్ను భారంతో సతమతం అవుతుండటంతో ఎట్టకేలకు వారికి ఊరటనిచ్చారు. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.12 లక్షల వరకు ఆదాయాన్ని ఆర్జించేవారికి పన్నుభారం లేకుండా చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.50.65 లక్షల కోట్ల అంచనాలతో శనివారం లోక్‌సభలో భారీ బడ్జెట్టును సమర్పించారు. ప్రపంచవ్యాప్త అనిశ్చితి నేపథ్యంలో నెమ్మదించిన ఆర్థిక రథాన్ని పరుగులు తీయించడానికి ఈసారి అనేక ప్రతిపాదనలు చేశారు. రక్షణ రంగానికి సముచిత కేటాయింపులు, అన్నదాతలకు ఆరు పథకాలు ప్రకటిస్తూనే దీర్ఘకాల వ్యాధులకు అవసరమయ్యే కొన్ని ఔషధాలకు సుంకాలు మినహాయించారు. కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు, కిసాన్ క్రెడిట్ కార్డులు, విద్యారంగంలో కృత్రిమ మేధ వినియోగం, బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితి పెంపు, వృద్ధులకు వచ్చే బ్యాంకు వడ్డీపై పన్ను మినహాయింపు పెంచడం, లిథియం అయాన్ బ్యాటరీలకు ప్రోత్సాహకాలు వంటివి అనేకం ఈ బడ్జెట్లో ఉన్నాయి. జీడీపీలో 4.4 శాతానికి ఆర్థిక లోటు పరిమితం అవుతుందని ప్రభుత్వ అంచనా.

### డిమాండును పెంచేలా..

ప్రభుత్వం నిర్దేశించుకున్న స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలను ఛేదించేలా నిర్మలా సీతారామన్ కసరత్తు చేశారు. స్వల్పకాల లక్ష్యం కింద ఈ నెలలో జరగబోయే దిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి నిలిపినట్లు కనిపిస్తోంది. మధ్యతరగతి వేతన జీవులకు ఆదాయపు పన్ను మినహాయింపులు ప్రకటించడం దేశ రాజధానిలో భాజపాకు సానుకూల వాతావరణం కల్పించే అంశం. బిహార్‌కు విభిన్న ప్రాజెక్టులు ప్రకటించడం వెనుక ఈ ఏడాది చివరలో జరిగే ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్టికోణం ఉందన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది. దీర్ఘకాల లక్ష్యాలైన ఆర్థిక సంఘటితత్వం, ఉద్యోగాల కల్పన, వృద్ధిరేటుకు ఊతమిచ్చేందుకు వీలుగా డిమాండ్‌ను పెంచేందుకు భిన్నమైన నిర్ణయాలు ప్రకటించారు. పన్ను వసూళ్లు బాగుండటంతో గత ఏడాది లక్ష్యంగా నిర్దేశించుకున్న 4.9% ఆర్థిక లోటు 4.8 శాతానికి పరిమితమైంది. ఆ ధైర్యంతోనే ఇప్పుడు ఆర్థికమంత్రి రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని నష్టపోవడానికి సిద్ధమై మధ్యతరగతి వారికి వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు పరిధిని పెంచగలిగారు. ప్రజలచేతిలో కొంత డబ్బులుంటే వినిమయం ఊపందుకుని, దేశీయంగా పెట్టుబడులు పెరిగి, కొత్తగా ఉపాధి కల్పనకు దారితీస్తుందన్నది ఆమె ప్రణాళిక. దీనివల్లే

- మిగతా 2వ పేజీలో

> వికసిత భారతదేశంలో పేదరికం ఉండదు. నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోఉంటాయి. ప్రతి ఒక్కరినీ సమ్మిళిత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం. ఆర్థిక వ్యవస్థలోని ప్రతి అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం.
>
> – నిర్మలా సీతారామన్

### 140 కోట్ల మంది ప్రజల ఆశలు నెరవేర్చే పద్దు



దేశ అభివృద్ధి ప్రయాణంలో ఈ బడ్జెట్ ఓ ముఖ్యమైన మైలురాయి. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేరుస్తుంది. దేశాన్ని వికసిత భారత్ వైపు తీసుకువెళ్లగలిగే యువతకు అనేక రంగాల్లో అవకాశాలను కల్పిస్తుంది. బడ్జెట్‌లు సాధారణంగా ఖజానాను నింపడంపై దృష్టి సారిస్తాయి. ఈ బడ్జెట్ ప్రజల జేబులు నింపేందుకు, పొదుపు, పెట్టుబడులు పెంచి వృద్ధికి దోహదం చేస్తుంది.

– ప్రధాని మోదీ



## ఎలా ముందుకెళదాం?

**కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం**

**2024-25 రాష్ట్ర బడ్జెట్... అంచనా కంటే తగ్గేలా ఉంది**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల సుదీర్ఘ భేటీ**

**పార్టీ పరిస్థితి, కొందరు ఎమ్మెల్యేల పనితీరుపైనా చర్చ**

హైదరాబాద్: 'కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదు. తీవ్ర అన్యాయం జరిగింది. మరో వైపు రాష్ట్ర బడ్జెట్.. అంచనా కంటే తగ్గేలా ఉంది. ఈ నేపథ్యంలో వచ్చే రెండు నెలల్లో ఉన్న నిధులను ఖర్చు చేయడంలో ప్రాధాన్యాలను నిర్ణయించుకొని ముందుకెళ్లాలి' అని పలువురు మంత్రులు సూచించినట్లు తెలిసింది. సమగ్ర కుటుంబ సర్వే (కులగణన), ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్‌తో పాటు కేంద్ర బడ్జెట్, రాష్ట్ర బడ్జెట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు చర్చించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రివర్గ సహచరులతో శనివారం సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. సుమారు 8 గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో మంత్రులందరూ పాల్గొన్నారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితి, కొందరు ఎమ్మెల్యేల పనితీరు తదితర అంశాలపై కూడా చర్చించినట్లు సమాచారం. మొదట కేంద్ర బడ్జెట్ గురించి, రాష్ట్ర బడ్జెట్‌లో ఇప్పటివరకు వచ్చిన ఆదాయం, చేసిన ఖర్చు, వచ్చే రెండు నెలల ప్రాధాన్యం గురించి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రజంటేషన్ ఇచ్చినట్లు తెలిసింది. హైదరాబాద్ నగరాభివృద్ధి, వరంగల్ భూగర్భ డ్రైనేజీ, గృహనిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్.. ఇలా పలు పథకాలకు నిధులు కేటాయించాలని కోరితే కేంద్రం దేనికీసానుకూలంగా

- మిగతా 2వ పేజీలో

# బడ్జెట్‌లో రాష్ట్రానికి మళ్లీ నిరాశే

## రాష్ట్ర ప్రభుత్వ విన్నపాలు గాలికి.. ప్రాధాన్య ప్రాజెక్టులకూ రిక్తహస్తం

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపింది. రాష్ట్రానికి సంబంధించిన ఏ ఒక్క పథకానికి గానీ, ప్రాజెక్టుకు గానీ బడ్జెట్‌లో చోటు దక్కలేదు. రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రాజెక్టుల కోసం ప్రతిపాదనలిచ్చినా, ఫలితం కనిపించలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఇచ్చిన వినతులపైనా స్పందించలేదు. కొత్త ప్రాజెక్టులు, కార్యక్రమాల్లోనూ రాష్ట్రానికి చోటు దక్కలేదు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో మరోసారి 'తెలంగాణ' పదం వినిపించకుండా పోయిందని రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షం భారాస తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి.



### అన్నీ పెండింగే

విభజన హామీలకు సంబంధించిన ప్రతిపాదనలు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్నాయి. బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటు వంటివి.. ఈ జాబితాలో ఉన్నాయి. ప్రధానంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో భారీ ఉక్కు కర్మాగారం నిర్మించాలని రాష్ట్రం కోరుతోంది. దీనిపై వివిధ ప్రతిపాదనలున్నా.. ఇప్పటి వరకు మంజూరు కాలేదు. కాజీపేటలో రైల్వే కోచ్‌ల తయారీ కర్మాగారంపైనా అధికారిక ప్రకటన వెలువడలేదు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినా.. పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. ఏళ్ల తరబడి డిమాండ్ల మేరకు పసుపు బోర్డు ఏర్పాటు చేసినా, బడ్జెట్లో దానికి నిధులు కేటాయించకపోవడం గమనార్హం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా, నవోదయ కళాశాలలు, సైనిక పాఠశాలలతో పాటు కొత్త వైద్యకళాశాలల ఏర్పాటుపైనా కేంద్రం నుంచి స్పందన లేదు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. వీటికి భారీగా నిధులు అవసరమవుతాయని, కేంద్రం సాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఇతర కేంద్రమంత్రులకు వినతిపత్రాలు సమర్పించారు. సీఎం, ఆయా శాఖల మంత్రులు కేంద్రానికి లేఖలు రాసి గుర్తుకు తెస్తున్నారు. ఆయా శాఖల కార్యదర్శులు, డైరెక్టర్లు సైతం దిల్లీకి వెళ్లి కేంద్ర కార్యదర్శులను కలుస్తున్నారు.. అయినా కేంద్రం నుంచి స్పందన లేదు.

### నిధులు తక్షణావసరమైనా..

కేంద్ర బడ్జెట్‌కు ముందు ప్రతిసారీ పెండింగు, కొత్త ప్రాజెక్టులు, ఇతర ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తు చేస్తోంది. రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, మూసీ పునరుజ్జీవ పథకం సహా తొమ్మిది ప్రాజెక్టులకు రూ. 1.63 లక్షల కోట్లు కావాలని కేంద్రాన్ని కోరింది. ఇంకా సెమీకండక్టర్ మిషన్, సింగరేణికి కొత్త బొగ్గు గనులు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నెలలుగా కేంద్రాన్ని కోరుతోంది. ఈసారి కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర సీనియర్ అధికారులు దిల్లీకి వెళ్లి కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ సహా పలువురు ఉన్నతాధికారులను కలిసి ప్రతిపాదనలు సమర్పించారు. పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు అటవీ శాఖ అనుమతులు, విద్యుత్ బస్సుల కొనుగోలుకు రాయితీలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 20 లక్షల ఇళ్లు, విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్, వ్యవసాయంలో సౌరవిద్యుత్ పంపుసెట్ల వినియోగానికి

- మిగతా 2వ పేజీలో



# వేతన జీవులకు 'ఐటీ' పార్టీ

**రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను లేదు**

**రూ.75,000 ప్రామాణిక తగ్గింపూ లభిస్తుంది**

**2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి వర్తింపు**

**కొత్త పన్ను విధానంలో శ్లాబుల సవరణ**

**మధ్య తరగతికీ పెద్ద ఉపశమనం**

**పాత పన్ను విధానంలో మార్పు లేదు**

**బడ్జెట్‌లో ప్రతిపాదించిన**

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



**వార్షికాదాయం రూ.12 లక్షలు మించితే ఆదాయ పన్ను శ్లాబులు ఇలా**

| ఆదాయ శ్లాబు (రూపాయల్లో) | పన్ను రేటు (శాతాల్లో) |
|---|---|
| 0-4 లక్షలు | లేదు |
| 4-8 లక్షలు | 5 |
| 8-12 లక్షలు | 10 |
| 12-16 లక్షలు | 15 |
| 16-20 లక్షలు | 20 |
| 20-24 లక్షలు | 25 |
| 24 లక్షలు ఆ పైన | 30 |

మధ్య తరగతి ఆదాయ వర్గీయులు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న తీపి కబురును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 బడ్జెట్‌లో ప్రతిపాదించారు. వేతన జీవులను సంతోషపరుస్తూ, కొత్త పన్ను విధానంలో చెల్లించాల్సిన పన్ను తగ్గేలా శ్లాబులను సవరించారు. 2014 తర్వాత చూస్తే, ప్రస్తుతం ప్రకటించిన శ్లాబులే మధ్య తరగతికి పెద్ద ఉపశమనం. కొత్త ఆదాయ పన్ను విధానంలోనే ఈ పన్ను రేట్లు ఉంటాయి. ఈ మార్పు ఫలితంగా మధ్య తరగతి వారి చేతిలో మిగులు మొత్తం పెరిగే అవకాశాన్ని కల్పించారు. అన్ని వస్తువులు, సేవల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, పన్ను మినహాయింపు మొత్తాన్ని

2లో

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 2 ఫిబ్రవరి 2025

# రూ.50 లక్షల కోట్లు దాటిన నిర్మలమ్మ పద్దు

(మొదటి పేజీ తరువాయి)



నిర్మలా సీతారామన్ బడ్జెట్‌కు సాధారణ ప్రజల నుంచి ఇదివరకు ఎన్నడూలేనంత సానుకూలత కనిపించింది.

### పది లక్ష్యాలు..

పేదలు, యువత, రైతులు, మహిళలకు సాధికారత కల్పించడానికి పది లక్ష్యాలను నిర్దేశించుకొని దాని ప్రకారం కేటాయింపులు జరిపినట్లు బడ్జెట్ పద్దులు చెబుతున్నాయి. స్వాతంత్ర్య శతవసంతోత్సవం నాటికి భారత్‌ను వికసితం చేయాలంటే పేదరిక నిర్మూలన, వందశాతం మందికి నాణ్యమైన విద్య, వైద్యం, నైపుణ్యశిక్షణ కల్పించి అర్థవంతమైన ఉపాధి సృష్టి, ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల భాగస్వామ్యం పెంపులాంటి లక్ష్యాలను చేరుకోకతప్పదన్న ఉద్దేశంతో ఆర్థికమంత్రి అడుగులు వేశారు. గ్రామీణప్రాంత వాసులకు నైపుణ్యం కల్పించి గ్రామీణ ఆర్థిక రంగంలోకి పెట్టుబడులు, సాంకేతికతను తీసుకొచ్చి ఉత్తేజపరచాలని నిర్ణయించారు. పల్లె ప్రజలకు వారు ఉన్నచోటనే ఉపాధి అవకాశాలు కల్పించి వలసలను నివారించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిద్వారా గ్రామీణ మహిళలు/ యువత, చిన్న-సన్నకారు రైతులు, కౌలు రైతులకు సాధికారత కల్పించవచ్చన్నది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.

### ఎంఎస్ఎంఈ, అంకురాలకు అగ్రతాంబూలం

అత్యధికమందికి ఉపాధి కల్పించే ఎంఎస్ఎంఈ రంగానికీ ఆర్థికమంత్రి బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. వచ్చే అయిదేళ్లలో ఈ రంగానికి అదనంగా రూ.లక్షన్నర కోట్ల రుణాలు అందించడం ద్వారా నిరాటంకంగా ముందుకెళ్లేందుకు బాటలు వేస్తున్నారు. యువత ఉద్యోగార్థులుగానే మిగిలిపోకుండా తమలోని ఆలోచనలను పెట్టుబడిగా పెట్టి ఎదగడానికి వీలుగా అంకురాలకు మరో రూ.పదివేల కోట్లు అందుబాటులోకి తెస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఒక పథకాన్ని ప్రకటించారు. అట్టడుగు వర్గాలు పైకిరావడానికి చేయూతనిచ్చే ప్రయత్నం చేశారు. ఇప్పటివరకూ పెద్దగా గుర్తింపులేని భారతీయ బొమ్మల తయారీదారులకు జాతీయ కార్యాచరణ ప్రకటించి ఆ రంగంలోని కళాకారుల ఆశలకు ఊపిరిలూదారు. 2014 తర్వాత ఏర్పడిన అయిదు ఐఐటీల్లో కొత్తగా మరో 6,500 మంది విద్యార్థులు చదువుకునేలా మౌలికవసతులు పెంచుతామని ప్రకటించడంవల్ల ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాలకు ప్రయోజనం కలగనుంది. వచ్చే అయిదేళ్లలో కొత్తగా 75వేల వైద్య సీట్లు పెంచుతామని ప్రకటించడంవల్ల ఆ రంగం వైపు వెళ్లాలనుకుంటున్న యువతకు అవకాశాలు చేతికందనున్నాయి. కోటిమంది గిగ్‌వర్కర్లకు సామాజిక భద్రత కల్పించనున్నారు.

### జల్ జీవన్ మిషన్ పొడిగింపు

వచ్చే మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటుచేస్తామని చెప్పడం.. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నవారికి సంజీవనిగా మారనుంది. రాష్ట్రాలకు మౌలిక వసతుల కల్పనకు 50 ఏళ్ల కాలానికి వడ్డీలేని రుణమిచ్చే పథకానికి కేటాయింపులను రూ.1.50 లక్షల కోట్లకు పెంచడంవల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలాంటి రాష్ట్రాలకు మేలుకలిగే సూచనలు కనిపిస్తున్నాయి. జల్‌జీవన్ మిషన్ 2028 వరకు పొడిగించడం ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలం. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ పథకాన్ని అందిపుచ్చుకున్నా గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం కారణంగా రాష్ట్రంలో అది చతికిలపడింది. 2024తో ముగియనున్న ఈ పథకం కాలపరిమితిని 2028 వరకు పొడిగించడంవల్ల ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన గ్రామీణులందరికీ కొళాయి నీరు దక్కే అవకాశం ఉంది.

రూ.లక్ష కోట్లతో ఏర్పాటుచేసిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ నగరాలను గ్రోత్‌హబ్‌లుగా మార్చడానికి దోహదం చేయనుంది. ఉడాన్ స్కీంను మరో పదేళ్లు పొడిగించడంవల్ల చిన్న, మధ్యతరహా నగరాలనుంచి పెద్ద నగరాలకు విమాన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను విస్తృతం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. రాష్ట్రాల పోటీతత్వానికి పదునుపెట్టడానికి 2025 నుంచి మళ్లీ 'పెట్టుబడులకు స్నేహపూరిత సూచీ' తీసుకొస్తానని ప్రకటించడం ద్వారా బాగా పనిచేసే రాష్ట్రాలు పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించడం సులభం కానుంది. స్వతంత్రభారత చరిత్రలో వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి కొత్త మైలురాయిని అధిగమించిన నిర్మల తొలిసారి రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను తీసుకొచ్చి భారత్‌కున్న శక్తిసామర్థ్యాలను చాటారు. ప్రధాని దీనిని ప్రజా బడ్జెట్‌గా అభివర్ణించారు.

## బడ్జెట్‌లో రాష్ట్రానికి మళ్లీ నిరాశే

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సాహకాలు, ఫీడర్ స్థాయిలో సౌర విద్యుత్ వినియోగానికి అనుమతులు, విద్యుత్ అభివృద్ధి నిధి తదితరాలు కావాలని విన్నవించారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వడ్డీ తగ్గించాలని, సంప్రదాయేతర విద్యుత్ కొనుగోలుపై జరిమానాను మినహాయించాలని, సంప్రదాయేతర విద్యుత్ నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు సమర్పించినా కేంద్రం కరుణించలేదు. తాజా బడ్జెట్‌పై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సూక్ష్మ పరిశీలన చేశారు. ఏ శాఖ ద్వారా కూడా తెలంగాణ ప్రత్యక్ష ప్రయోజనాలు పొందే పథకాలు, కార్యక్రమాలు కనిపించలేదు. పరోక్ష ప్రయోజనాలను అన్వేషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అధికారులు తెలిపారు.

## వేతన జీవులకు 'ఐటీ' పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

పెంచితే బాగుంటుందనే వారి ఆకాంక్షను ఆర్థిక మంత్రి నిజం చేశారు. ప్రతిపాదిత పన్ను రేట్ల ప్రకారం సాధారణ వార్షిక ఆదాయంలో రూ.12 లక్షల వరకు (మూలధన లాభాలు మినహా) పన్ను రాయితీ (రిబేటు) అందుతుంది. దీనికి అదనంగా వేతన జీవులకు రూ.75,000 వరకు ప్రామాణిక తగ్గింపూ లభిస్తుంది. అంటే.. ప్రామాణిక తగ్గింపుతో కలిపి ఉద్యోగులకు రూ.12,75,000 వరకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన లక్ష్యాలను సాధించడంలో ఇది కచ్చితంగా సహాయ పడనుంది. ముఖ్యంగా కొన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని ఆర్థిక మంత్రి ఈ ప్రతిపాదనలు చేశారని తెలుస్తోంది. అవి ఏమంటే...

పన్ను సంస్కరణలను తీసుకొచ్చి, మధ్య తరగతిపై ప్రత్యేకంగా దృష్టి సారించడం.
టీడీఎస్/టీసీఎస్ ఇబ్బందులను తొలగించడం, హేతుబద్ధీకరణ చేయడం.
స్వచ్ఛందంగా పన్ను రిటర్నులు దాఖలు చేయడాన్ని ప్రోత్సహించడం.
నిబంధనల భారాన్ని తగ్గించడం.
అందరినీ కొత్త పన్ను విధానం వైపు ప్రోత్సహించేందుకే...

మినహాయింపులు అనుమతించే పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులనూ ఆర్థిక మంత్రి ప్రకటించలేదు. అందరినీ కొత్త పన్ను విధానంవైపు ప్రోత్సహించేందుకే మంత్రి ప్రయత్నించారని బడ్జెట్‌ను పరిశీలిస్తే అర్థం అవుతోంది. పాత పన్ను విధానంలో రూ.2,50,000 వరకు పన్ను ఉండదు. రూ.2,50,000 నుంచి రూ.5,00,000 వరకు 5%, రూ.5,00,000 నుంచి రూ.10లక్షల వరకు 20%, రూ.10లక్షలకు పైన 30% పన్ను చెల్లించాల్సి వస్తుంది.

### టీడీఎస్‌లో ఉపశమనం

ప్రస్తుత నిబంధనల ప్రకారం బ్యాంకుల్లోని డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు (60 ఏళ్లు పైబడిన వారికి) జమయ్యే వార్షిక వడ్డీ రూ.50,000 దాటితే.. దానిపై మూలం వద్ద పన్ను (టీడీఎస్) వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ మొత్తాన్ని రూ.1,00,000కు పెంచుతూ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. 60 ఏళ్ల లోపు వ్యక్తులకు ఈ మొత్తాన్ని రూ.40,000 నుంచి రూ.50,000కు పెంచారు.

ప్రస్తుత నిబంధనల ప్రకారం రూ.2,40,000 కంటే ఎక్కువ వార్షిక అద్దె చెల్లించాల్సిన వాణిజ్య ప్రాంగణాలకు 10 శాతం టీడీఎస్ (మూలం వద్ద పన్ను) వసూలు చేయాల్సి ఉండేది. ఇప్పుడు దీన్ని రూ.6 లక్షలకు పెంచారు.

అలాగే విదేశీ చెల్లింపులు (లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్-ఎల్ఆర్ఎస్) ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.7 లక్షలు దాటితే టీసీఎస్ (మూలం వద్ద పన్ను) వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ పరిమితి రూ.10లక్షలకు పెరిగింది. బ్యాంకుల నుంచి విద్యా రుణం తీసుకుని, ఆ మొత్తాన్ని విద్యార్థి ఫీజు కోసం విదేశాలకు పంపితే, ఇకపై ఎలాంటి టీసీఎస్ ఉండదు.

2024 ఆగస్టు 29, ఆ తర్వాత నుంచి సీనియర్ సిటిజన్లు ఎన్ఎస్ఎస్ పథకం నుంచి తీసుకున్న మొత్తానికి ఎలాంటి పన్నూ వర్తించదు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలకూ సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాకు వర్తించే నిబంధనలు అమల్లోకి వచ్చాయి.

### నాలుగేళ్ల వరకు..

ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసినా.. ప్రకటించిన ఆదాయంలో ఏమైనా తేడాలుంటే.. వాటిని రెండేళ్లపాటు సరిచేసుకునే అవకాశం ఉంది. 2022లో ఈ నిబంధన తీసుకొచ్చినప్పటి నుంచి దాదాపు 90 లక్షల మందికి పైగా పన్ను చెల్లింపుదారులు దీన్ని ఉపయోగించుకున్నారు. స్పందన బాగున్న నేపథ్యంలో, రెండు సంవత్సరాల వ్యవధిని నాలుగేళ్లకు పెంచాలని ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

### రెండు ఇళ్లకు వర్తింపు

గృహ నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చేందుకూ కొన్ని నిబంధనలను బడ్జెట్ సవరించింది. ఇప్పటి వరకూ సొంతంగా వాడుకుంటున్న ఒక ఇంటిపై మాత్రమే, కొన్ని నిబంధనల మేరకు వార్షిక విలువను 'నిల్'గా చూపించే అవకాశం ఉంది. ఇప్పటి నుంచి ఇది రెండు ఆస్తులకు వర్తించేలా బడ్జెట్‌లో ప్రతిపాదన చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం.. కొత్త పన్ను పద్ధతిని ఎంచుకున్న వారిలో, రూ.12 లక్షల వార్షికాదాయం కలిగినవారు రూ.80,000 వరకు పన్ను చెల్లించాల్సి ఉండేది. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి వీరు ఒక్క రూపాయి పన్ను చెల్లించక్కర్లేదు. రూ.18 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తి రూ.70,000 పన్ను ప్రయోజనం పొందుతారు.

## ఇదొక డ్రీమ్ బడ్జెట్: కిషన్‌రెడ్డి

### 95% కేంద్ర పథకాల ద్వారా తెలంగాణకు లబ్ధి



దిల్లీ: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ 'డ్రీమ్ బడ్జెట్'గా నిలిచిపోతుందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 2014 నుంచి తీసుకున్న ఎన్నో సంస్కరణల ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. భాజపా ఎంపీలు డీకే అరుణ, కొండావిశ్వేశ్వర్‌రెడ్డిలతో కలిసి శనివారం ఆయన దిల్లీలోని తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. "ఆర్థికమంత్రి 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా బాటలు వేశారు. వ్యక్తిగత ఆదాయపన్ను మినహాయింపు పరిధిని రూ.12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయం. గత 20 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ ఈ పన్ను శ్లాబ్‌లపైనే చర్చ జరిగేది. వాటికి ఆర్థికమంత్రి ఇప్పుడు ఫుల్‌స్టాప్ పెట్టారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గినా ప్రజల చేతుల్లో అవసరాలకు తగ్గట్లు డబ్బు చేరుతుంది.

### సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు ఆపన్నహస్తం

95% కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా తెలంగాణకు లబ్ధి చేకూరనుంది. ఎంఎస్ఎంఈలకు వచ్చే ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్ల రుణం అందించబోతున్నాం. దీనివల్ల రాష్ట్రంలో రిజిస్టర్ అయిన 10 లక్షలకుపైగా ఎంఎస్ఎంఈలకు ప్రయోజనం చేకూరుతుంది. రూ.10 వేల కోట్లతో ఏర్పాటుచేసిన స్టార్టప్ ఫండ్ వల్ల తెలంగాణ స్టార్టప్‌లు వృద్ధి చెందుతాయి. సహకార సమాఖ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా రాష్ట్రాలకు రూ.1.5 లక్షల కోట్లమేర వడ్డీలేని రుణాలు అందించబోతున్నారు. రూ.10 వేల కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌నుంచి హైదరాబాద్ వంటి నగరాలకు నిధులు రానున్నాయి. అమృత్ పథకం కేటాయింపులను రూ.6 వేల కోట్లనుంచి రూ.10 వేల కోట్లకు పెంచడం ద్వారా తెలంగాణలోని 125కు పైగా పట్టణ స్థానిక సంస్థలకు లబ్ధి చేకూరనుంది. వీధివ్యాపారులకు రూ.30 వేల విలువైన క్రెడిట్ కార్డులు అందించడం వల్ల తెలంగాణలోని సుమారు 7.5 లక్షల మందికి ప్రయోజనం కలగనుంది" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



## నేడే బీసీ రాజకీయ యుద్ధభేరి

హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానం వేదికగా బీసీ ల సమ్మేళనం

లక్షకు పైగా జనసమీకరణకు కసరత్తు

పాల్గొనున్న డిఎంకె, ఆర్జెడి, సమాజ్‌వాదీ పార్టీ, బిజెపి ఎంపిలు.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

రెడ్డి రాజ్యంలో బీసీ లు ఏకమయ్యేనా?

తీన్మార్ మల్లన్న అండగా బీసీ ఆజాదీ సైకిల్ యాత్ర..

తీన్మార్ మల్లన్న ప్రయత్నాలు ఫలించేనా?

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: రాష్ట్రంలోని బీసీ లను రాజకీయంగా ఏకం చేసి 2029 లో జరగనున్న ఎన్నికల్లో రాజ్యాధికార సాధనకు దిశగా అడుగులు వేయడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. బీసీ రాజకీయ యుద్ధభేరి పేరుతో నేడు హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వేదికగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బీసీల రాజకీయ ప్రస్థానం వైపు అడుగులు పడుతున్నాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో చేసిన వాగ్దానం ప్రకారం బీసీల 42శాతం రిజర్వేషన్ అమలులో విఫలమైంది. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో కేవలం ఇద్దరు బీసీ మంత్రులు తప్ప వేరే వారు లేరు.. బీసీల హక్కులను సాధించే దిశగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ లను ఏకతాటి మీదకు తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా బీసీల తో నేడు హనుమకొండలో బీసీ రాజకీయ యుద్ధభేరి నిర్వహిస్తున్నారు. ఈ సభకు తమిళనాడు నుండి అధికార పార్టీ డిఎంకె పార్లమెంట్ సభ్యులు విల్సన్, బీహార్ నుండి మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కూతురు ఆర్జెడి ఎంపి మీసా భారతీ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత వేత ములాయం సింగ్ యాదవ్ తనయుడు ఎంపీ ధర్మేంద్ర యాదవ్, బిజెపి ఎంపి ఆర్.కృష్ణయ్య, బీఆర్ఎస్ నేతలు బండా ప్రకాశ్, సిరికొండ మధుసూధనాచారి, తదితరులు హాజరుకానున్నారు. ఈ తరుణంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో సుమారు 43 మంది రెడ్డి సామాజిక వర్గం ఎమ్మెల్యేలు,19 మంది ఓ సి ఎమ్మెల్యేలు గెలుపొందారు. అలాంటిది నేడు హనుమకొండలో జరుగుతున్న బీసీ రాజకీయ యుద్ధ బెరికి రాష్ట్రంలోని రెడ్డి రాజ్యానికి వ్యతిరేకంగా లక్ష మంది బీసీలు ఎలా హాజరవుతారనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి ఒకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కారు లో ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహిస్తున్న తీన్మార్ మల్లన్న బీసీల రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలైన డీఎంకే ఆర్జెడి సమాజ్వాది పార్టీ ఎంపీలను సభకు పిలవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు ఈ మధ్యకాలంలో బీసీ రిజర్వేషన్ విషయంలో ముఖ్యంగా రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్న తీన్మార్ మల్లన్న కాంగ్రెస్లోని బీసీ ప్రజాప్రతినిధులను ఏకం చేయడంలో విఫలమవుతున్నారు బిసి రాజకీయ యుద్ధభేరి కి మద్దతుగా బిసి ఆజాది సైకిల్ యాత్ర తో బీసీల రాజకీయ యుద్ధ వీరికి మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు ఇన్ని రకాలుగా బీసీ రిజర్వేషన్ కోసం ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డి రాజ్యంలో అన్ని పార్టీల నాయకులను ఏకం చేస్తూ బీసీ రాజ్యాధికారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు కానీ బీసీ ప్రజాప్రతినిధులను ఏకం చేయడంలో విఫలమవుతున్నారు బిసి రాజకీయ యుద్ధభేరి కి మద్దతుగా బిసి ఆజాది సైకిల్ యాత్ర తో బీసీల రాజకీయ యుద్ధ వీరికి మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు. ఇన్ని రకాలుగా బీసీ రిజర్వేషన్ కోసం ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డి రాజ్యంలో అన్ని పార్టీల నాయకులను ఏకం చేస్తూ బీసీ రాజ్యాధికారం దిశగా ప్రయత్నాలు చేస్తున్న మల్లన్న ప్రయత్నాలు ఎంతవరకు సఫలమవుతాయో చూడాలి..



## ఎలా ముందుకెళదాం?

(మొదటి పేజీ తరువాయి)

స్పందించలేదని, తీరని అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడినట్లు తెలిసింది. సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు వేర్వేరు ప్రకటనల్లో కేంద్ర బడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై ధ్వజమెత్తారు.

### బడ్జెట్ రూ.60 వేల కోట్ల మేర తగ్గే అవకాశం

కేంద్రం నుంచి ఎలాంటి సాయమూ ప్రకటించనందున.. రాష్ట్ర బడ్జెట్‌పై అది చూపే ప్రభావం, నిధుల భారంపై ఈ సమావేశంలో చర్చించారు. 2024-25వ ఆర్థిక సంవత్సరానికి రూ.2.91 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా, రూ.60 వేల కోట్ల మేర తగ్గే అవకాశం ఉందని కూడా సమావేశంలో అంచనాకు వచ్చినట్లు తెలిసింది. పెట్టుబడి వ్యయం కింద రూ.16 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు సమాచారం. 'రుణాలకు అసలు, వడ్డీ కింద చెల్లించడానికి మళ్లీ అప్పులు చేయాల్సి వచ్చింది. ఆ మొత్తం కాకుండా అదనంగా రూ.12 వేల కోట్ల వరకు రాష్ట్ర ఖజానా నుంచి చెల్లించాల్సిన పరిస్థితి. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపింది' అనే అభిప్రాయం ఈ భేటీలో వ్యక్తమైనట్లు తెలిసింది. వచ్చే రెండు నెలలు జీతాలు, అప్పులకు తిరిగి చెల్లించాల్సింది పోనూ మిగిలే మొత్తం ఎలా వ్యయం చేద్దాం, ఏ పనులకు బిల్లులు చెల్లించాలనే అంశంపై ఎక్కువగా చర్చ జరిగినట్లు సమాచారం.

### గట్టిగానే వ్యవహరిద్దాం

కొందరు ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై కూడా చర్చించినట్లు తెలిసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే.. ముగ్గురు, నలుగురితో సమావేశమై పనుల కోసం కలిసి ఒత్తిడి చేద్దామని చర్చించినట్లు గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారమవుతోంది. ఈ భేటీలో అది ప్రస్తావనకు వచ్చినా, ఇలాంటి వాటికి అంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదని, గట్టిగానే వ్యవహరిద్దామని ముఖ్యమంత్రి, కొందరు మంత్రులు పేర్కొన్నట్లు విశ్వసనీయ సమాచారం. కులగణన, బీసీ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ నివేదికలు అందగానే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి చర్చించడం, ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించడం, స్థానిక సంస్థల ఎన్నికలు.. ఇలా పలు అంశాలపై కూడా చర్చించినట్లు తెలిసింది.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి..

# సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్

**– రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**–ఫెడరేషన్ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి..సంఘానికి సభ్యత్వ నమోదు కీలకం:– టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమాలు తప్పవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు వస్తాయని, ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఫెడరేషన్ స్థానిక ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాను రాను జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టులకు కీలకమని, ఎందుకంటే అక్రెడిటేషన్ కార్డులను బాగా తగ్గిస్తారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ బలోపేతానికి ప్రతి జిల్లా, నియోజకవర్గాల్లో జర్నలిస్టులంతా కలిసిరావాలని,ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యదర్శి వంగాల వెంకన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు జి. జమున, ఓరుగంటి సుభాష్ , పి.వెంకన్న, వై.అశోక్.ఎ.రాములు, పి. శశి, జి.క్రాంతి, వై.యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

### అడ్ హాక్ కమిటీ ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తుంగతుర్తి నియోజకవర్గం అడ్ హాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కన్వీనర్ గా వంగాల వెంకన్న(జ్యోతి దినపత్రిక), కో–కన్వీనర్లుగా పల్లా సత్యనారాయణ(సూర్య),అబ్బగాని వేణు(తెలంగాణవార్త), షేక్ జాని ఎన్నికయ్యారు. అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గం మహాసభ, నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియను జరపాలని సమావేశం తీర్మానించింది.




## ఏలాంటి అవినీతికి పాల్పడ్డ తాను దేనికైనా సిద్ధమే

**– భారత యువజన సంఘం ఉప్పల్ ఇంచార్జ్ అధ్యక్షుడు బజారు అర్జున్ గౌడ్**

**నీతి నిజాయితీతో పని చేస్తున్న తనపై పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టడం కొంతమంది పెద్ద మనుషులకు సబబేనా... బజార్ అర్జున్ గౌడ్**

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):– తన ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంతమంది పెద్ద మనుషులు తమపై తప్పుడు కేసు పెట్టి ఇబ్బందులు గురిచేయడం సరికాదని భారత యువజన సంఘం ఇన్చార్జ్ అధ్యక్షులు బజార్ అర్జున్ గౌడ్ అన్నారు. శనివారం ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్లో గల భారత యువజన సంఘం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, తాను బాధ్యత చేపట్టి నుండి యువజన సంఘం అకౌంట్స్ సాదాసీదాగా ఉన్నాయని, భారత యువజన సంఘం స్థలము రోడ్డు అట్టి డబ్బులను రాకుండా ఎంతోమంది అడ్డుకున్నారని, వాటిని చేదించి కోర్టుకు పోయి కోర్టు ఆర్డర్ ద్వారా డబ్బులు తెప్పించామని,ఉప్పల్ పెద్ద మనుషుల సమక్షంలో వాటిని అకౌంట్స్ లో వేసామని, ప్రభుత్వము నుండి వచ్చిన డబ్బులు దుబారాగా ఖర్చు చేశానని, కొంతమంది మీటింగ్ కు రాని వ్యక్తులు ఆరోపించడం సమంజసం కాదని ఆయన అన్నారు. పైసా పైసా సైతం పెద్దమనుషుల సమక్షంలో తాము ఖర్చు చేస్తున్నామని, తనపై ఆరోపణ చేసిన వ్యక్తులు సమావేశమునకు వస్తే లెక్కల తోయుక్తంగా చూపిస్తామన్నారు. ఈ ప్లాటు తనదని 900 గజాలు స్థలంపై పక్కన ప్లాటు గల వ్యక్తి హైకోర్టులో కేసు వేశారని, రోడ్డులో పోయిన ప్లాట్ కోసం కాంపెన్సేషన్ డబ్బులు రాకుండా అడ్డుకున్నారని, వాటిని అధిగమిస్తూ అందుకు తగ్గట్టుగా తాను సైతం కోర్టుకు పోయి కేసులు వేసి, నేటి వరకు పెద్ద మనుషుల సలహాలతో పోరాటం చేస్తున్నామన్నారు. తాను అవినీతికి పాల్పడ్డానని తనపై, తన సంఘం సభ్యులు ప్రధాన కార్యదర్శి లింగాల ఐలేష్, కోశాధికారి శ్రవణ్ ముదిరాజ్ లపై కొంతమంది సమావేశానికి రానివారు కేసులు పెట్టడం భావ్యం కాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ పెద్దమనుషులు సంఘం కన్వీనర్లు మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి లు మాట్లాడుతూ యువకుడు,ఉత్సాహవంతుడు అర్జున్ గౌడ్, యువజన సంఘం సభ్యుడిగా బాధ్యత తీసుకున్న తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, క్రీడోత్సవాలు, మెడికల్ క్యాంపులు స్పోర్ట్స్ ,బ్లడ్ డొనేషన్ క్యాంపులు, ఏర్పాటు చేశారని, అతను ఏమైనా తప్పు చేస్తే పెద్దమనుషులుగా మీరందరూ కూడా రావాలని, వాటిని నేరుగా చూపిస్తే దాన్ని సవరిద్దామని వారు అన్నారు. ఇండోర్ స్టేడియం, క్రీడోత్సవాల మైదానం, ముందు షట్టర్లు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఉద్దేశంతో వారు ముందుకు వెళుతున్నారని, అలాంటి వారి పైన అవినీతి ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. అనంతరం సంఘం పెద్దల ఆధ్వర్యంలో కాంస్య గాంధీ విగ్రహం పునప్రతిష్టించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు బజార్ మురళీకృష్ణ, బింగి భరత్, రంగా భాస్కర్, ఏ వన్ అలీమ్, సంతోష్, సాగర్, మనోజ్, శివ,రాకేష్,భాను, అబ్బు, నవీన్, మనీష్,హరికృష్ణ, నవీన్, సాయి, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు పృథ్వీరాజ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్నటువంటి శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు,ఎం డి ఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ పృథ్వీరాజ్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ అధ్యక్షుడు రఘు, మాజీ వార్డ్ సభ్యులు యాదగిరి మరియు గ్రామస్తులు సమక్షంలో ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ భక్తుల ఆధ్యాత్మిక శ్రద్ధను ప్రోత్సహించేలా అన్ని మతాల దేవాలయాల అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. గత మూడు తరాలుగా మా కుటుంబం పేదల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తోంది. ఇళ్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను మా కుటుంబం చేపట్టి ప్రజల సంక్షేమానికి పాటుపడుతోంది. ఇప్పుడు నేనూ మా కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పటాన్చెరు పెద్దల సహకారంతో మరింత సమగ్రంగా ముందుకు సాగుతాను. భవిష్యత్తులో ప్రజలు ఆశించే విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానన పృథ్వీరాజ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఎం డి ఆర్ ఫౌండేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను ఎదిరించిన కరుడుగట్టిన దొంగ

**దొంగను పట్టుకొనే క్రమంలో కానిస్టేబుల్ పై గన్ తో ఎదురుదాడి .**

**కానిస్టేబుల్ తొడకు గాయం.**

**ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లోని ప్రీజం పబ్ లో ఘటన..**



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 1(వాయిస్ టుడే): హైదరాబాద్లోని గచ్చిబౌలిలో కాల్పులు కలకలం రేపాయి.గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లోని ప్రిజం పబ్లో సీసీఎస్ మాదాపూర్ పోలీసులు ప్రదీప్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, వీరస్వామి మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ఇంటిదొంగ బతుల ప్రభాకర్ను పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అతను పోలీసు సిబ్బందిపైకి ఎదురుతిరిగి పిస్టల్తో ఎదురుకాల్పులు జరిపాడు. ఫలితంగా హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామి రెడ్డి తొడపై బుల్లెట్ గాయం అయింది. వెంటనే గాయపడిన కానిస్టేబుల్ ను చికిత్స కోసం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. నిందితుడు ప్రభాకర్ ను గచ్చిబౌలి పోలీసుల అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.






## శ్రీ వాణి విద్యా నికేతన్ హై స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు..

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి..**

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 1(వాయిస్ టుడే): భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీలో శ్రీ వాణి విద్యా నికేతన్ హై స్కూల్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించడంలో విద్యార్థులు,సిబ్బంది కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ జయశ్రీ, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ వెంకట్ రావు,వైస్ ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, సెక్రెటరీ సుబ్బారావు, డైరెక్టర్లు రాములు,నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.




## మలబార్ గోల్డ్ బాలికల విద్యకు మద్దతు

సోమాజిగూడలోని తెలంగాణ స్టేట్ ఐఏఎస్ ఆఫీసర్స్ ఇన్స్టిట్యూట్లో జరిగిన కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్రానికి 2024–2025.. సంవత్సరానికి గాను తమ స్కాలర్షిప్ ప్రోగ్రామ్ను ప్రకటించింది. ఈ ప్రోగ్రాం ప్రకటించడం ద్వారా, మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన సామాజిక సేవ కార్యక్రమాల్లో సాధించిన ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఈ ప్రోగ్రాం బాలికల విద్యకు మద్దతు ఇవ్వడంలో మలబార్ గ్రూపు యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరాతో సహా), మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు. మలబార్ గ్రూప్ ఇండియా ఆపరేషన్స్ ఎండి ఆషర్ ఓ, రెస్ట్ ఆఫ్ ఇండియా మలబార్ గోల్డ్ డైమండ్స్ రిటైల్ హెడ్ సిరాజ్ పికె, మలబార్ గోల్డ్ డైమండ్స్ జోనల్ హెడ్ మొహమ్మద్ షరీజ్ మలబార్ గోల్డ్ డైమండ్స్ జోనల్ హెడ్ షానిబ్ మలబార్ గోల్డ్ డైమండ్స్ యొక్క ఇతర మేనేజ్మెంట్ టీమ్ సభ్యులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 21,000 మంది బాలికల విద్యకు మద్దతుగా ?16 కోట్ల రూపాయలను కేటాయించారు. తెలంగాణ రాష్ట్రంలోని 116 కళాశాలల్లో చదువుతున్న 3,900 మంది బాలికలకు చెక్కులు అందించారు.



## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన హబిభ సుల్తానా

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 1(వాయిస్ టుడే ): బొరబండ, సైట్–3 కాంగ్రెస్ నాయకులు రవి నాయుడు తండ్రి పి. వెంకటేశ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన కార్పొరేటర్ బొరబండ & మాజీ డిప్యూటి మేయర్, జిహెచ్ఎంసి మొహమ్మద్ బాబా ఫసియుద్దిన్ సతిమని హబీబా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్లో బీసీలకు మొండిచెయ్యి

హైదరాబాద్ : ఫిబ్రవరి 01: కేంద్ర బడ్జెట్లో బీసీలకు మొండి చెయ్యి చూపిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అన్నారు. బడ్జెట్లో బీసీలకు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు.

## సంరక్షణ స్కూల్ 20 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ఎంతో గర్వంగా, చాలా ఆనందంగా ఉంది




ఉద్యోగ జీవితంలో ఒక సాధారణ clerkగా మొదలయి, జగదంబ అనుగ్రహముతో డిప్యూటీ సెక్రటరీ గా ముగిసిన నా ప్రయాణం, మళ్ళీ నా 60వ వసంతంలో చిగురించి సంరక్షణ పేరుతో మహా వృక్షముగా ఎదిగి గత 20 ఏళ్లుగా దాదాపు 2000 పైగా చిన్నారుల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే ఒక లక్ష్యంగా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసింది. ఈ మహా వృక్షపు కొమ్మలు ఎందరో పిల్లలకి నీడ నిచ్చాయి. మన టీచర్లు వారితో పాటు మన సపోర్ట్ స్టాఫ్ ఈ వృక్షానికి చెట్టు వేర్లు రూట్స్ వాళ్ల కృషి, ప్రేమ, శ్రమ వల్లే పిల్లలు, ఉపాధ్యాయులు ఒక కుటుంబంలా మెదలుతూ ఈ స్థాయికి తీసుకు రాగలిగారు. పాత విద్యార్థులు ఎందరో మంచి కాలేజీల్లో చదువుతూ, మంచి ఉద్యోగాల్లో పని చేస్తున్నారు. ఇది మన అందరికీ ఎంతో గర్వకారణం ఈ ప్రయాణంలో నాతో ఉండి, తోడుగా నిలిచిన టీచర్స్ , స్టాఫ్ పిల్లలు, తల్లిదండ్రులకు, నా హృదయపూర్వక కృతజ్ఞతలు.ఇప్పుడు మన భవిష్యత్తు గురించి ఆలోచించే టైం వచ్చింది. ఇంకా ఎందరో చిన్నారుల జీవితాలు తీర్చిదిద్దాలి. స్కూల్ ను మరింత అభివృద్ధి చేసి, కొత్త పద్ధతులు ప్రవేశపెట్టి, మన పిల్లలకు ఒక మంచి భవిష్యత్తు ఇస్తూ, సంరక్షణ పేరును మరింత ఎత్తుకు తీసుకెళ్లడానికి మనందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని. ప్రిన్సిపాల్ జానకి తెలిపారు.

## ఘనంగా గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే ): రహమత్ నగర్ డివిజన్ కార్మిక నగర్ చిల్లాలో జరిగిన లిగ్యార్వి షరీఫ్లిఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గున రహమత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి... కార్మిక నగర్ నాయకులు నిర్వహించారు.. కార్యక్రమం లో పాల్గున్న..సాబెర్. రావిశంకర్..మన్సుర్.. ఇక్బల్.. లేతి ఫ్.. శ్రీనివాస్.అహ్మద్.. అనంతయ్య ఇతర నాయకులు పాల్గున్నారు....



# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## యర్రా శ్రీనివాసరావు డిమాండ్

ఖమ్మం, ఫిబ్రవరి 1 ( వాయిస్ టుడే): ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు ఆరు గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలి లేదంటే ప్రజా పోరాటాలు చేస్తామని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు ఖమ్మం 3 టౌన్ లో 30 డివిజన్ సుందరయ్య నగర్ మంచి కంటి నగర్ లలో సిపిఎం ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం 30 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ఏప్రిల్ నెలలో మధురైలో జరిగి ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ముఖ్యంగా ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేస్తామని చెప్పడం జరిగింది .కానీ ఆరుగారంటీలలో ముఖ్యమైనది వృద్ధాప్య పింఛన్లను 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచుతామని,



వికలాంగుల పింఛన్లు 4000 రూపాయల నుండి 6000కు పెంచుతామని హామీ ఇచ్చారు అంతేకాకుండా కళ్యాణ లక్ష్మి పథకం ఒక లక్ష 16 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు కానీ ఆ వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేదు మహిళలకు నెలకు 2500 రూపాయలు చొప్పున ఇస్తామని అన్నారు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద నాలుగు వేల రూపాయలు ఇస్తామన్నారు ఈ హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఫిబ్రవరి నెలలో ఎమ్మెల్సీ ఎన్నికలు మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి దరఖాస్తులు తీసుకున్నారు కానీ గత సంవత్సరం జనవరి నెలలో ఆరో తారీఖున ప్రజా పాలన ద్వారా అన్నింటికీ దరఖాస్తులు తీసుకున్నారు కానీ ఆ దరఖాస్తులు ప్రకారం సర్వేకు వచ్చారు తప్ప ఇంత మట్టుకు హామీలను అమలు చేయలేదు. మళ్ళీ కొత్తగా దరఖాస్తులు పెట్టుకోండి అని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారు కాబట్టి వెంటనే ఆరు గ్యారెంటీలను హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన కాసార్ల దేవరాములు పటేల్



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 1: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న దోమకొండ మండలం లింగుపల్లి గ్రామానికి చెందిన పద్మ అనే మహిళకు అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరం కాగా కామారెడ్డి పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన కాసార్ల దేవరాములు పటేల్ వారికి కావాల్సిన ఏబి పాజిటివ్ రక్తం ఇచ్చి మానవత్వం చాటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సేవ సమితి ప్రారంభించి దాదాపు 15 సంవత్సరాల నుండి దేవరాములు ఎక్కడ రక్తం అవసరం ఉంది అన్న హైదరాబాద్, నిజామాబాద్ మరియు వివిధ ప్రాంతాలకు ఎంత దూరం అయిన ఏ సమయంలో అయిన కామారెడ్డి నుండి అక్కడికి వెళ్లి రక్తం ఇచ్చే వాడని ఇప్పటికి ఇది 20 వ సారి అని తెలియజేసారు. జిల్లావ్యాప్తంగా విష జ్వరాలతో,డెంగ్యూ వ్యాధితో చాలామంది వివిధ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారని వారికి కావలసిన రక్తకణలను మరియు రక్తాన్ని అందజేయడానికి రక్తదాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం జరుగుతుందన్నారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుని బరిలో గుండారపు కృష్ణారెడ్డి

### - నేడు నామినేషన్ దాఖలు చేశారు



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 01: రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గా సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి బరిలో ఉన్నారు. శనివారం జిల్లా రెడ్డి సంఘం భవనంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కాగా ఇప్పటివరకు నలుగురు నామినేషన్ దాఖలు చేశారు. ఈనెల 12న ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

## గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్



మందమర్రి ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే): మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలో ఈనెల 14 తేదీ నుండి జరిగే గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయంలో శనివారం జాతర కమిటీ సభ్యులతో కలిసి జాతర గోడ పత్రులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14, 15,16 తేదీలలో జరిగే జాతరను ఘనంగా నిర్వహించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని సూచించారు. హ్యాపీ భద్రతల పరిరక్షణ దిశగా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయక్ పొడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పెద్ది భార్గవ్ పటేల్, గంజి రాజన్న ,ఆదివాసీ నాయకులు సాంస్కృతిక కళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేస్నేని రాజన్న, మనుమతుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 54 మంది బాలకార్మికులకు విముక్తి: ఎస్పీ సింధు శర్మ



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 1: జిల్లాలో ఆపరేషన్ స్మెల్-11 ద్వారా 54 మంది బాల కార్మికులకు విముక్తి కలిగించినట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 6 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మెల్-11వ విడతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చినట్లు తెలిపారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మెల్ -11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్, ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్ లేబర్, ఎన్జీవోస్, అధికారులతో టీం ఏర్పాటు చేసి జిల్లా అంతటా పర్యటిస్తూ.. 54 మంది బాలకార్మికులను గుర్తించినట్లు తెలిపారు.

ఇందులో 45 మంది మగ పిల్లలు, తొమ్మిది బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 46 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించామని, ముగ్గురిని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ చేర్పించామని, మరో ముగ్గురిని చిల్డ్రన్ హోమ్ కు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి 18 మంది తో పని చేయించుకుంటున్న యజమానులకు జరిమానా విధించినట్లు తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఆన్యాయం



### జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 1: బడ్జెట్ పై స్పందిస్తూ తెలుగు మహిళ అయిన నిర్మలా సీత రామన్ కేంద్రంలో బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలుగు రాష్ట్రాలు కి చెందిన నిర్మలమ్మ తెలంగాణ అన్యాయం చేశారు. ఇది బీహార్ ఎన్నికల బడ్జెట్ లాగా ఉంది. ఎన్నికల కోసమే బీహార్ కు నజరణాలు ఇచ్చారన్నారు. బీజేపీ తెలంగాణ పై వివక్ష చూపిస్తుంది. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయలని చూస్తుందని ఫైర్ అయ్యారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా ప్రత్యేక కేటాయింపు జరపలేదు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్ ను ఉపయోగించుకుంటుందని అన్నారు దేశం మొత్తం ప్రజల నుండి వసూలు చేసిన పన్నులను అన్ని రాష్ట్రాలకు సమానంగా పంచాలి. ఈ బడ్జెట్లో కీలక రంగాలకు కేటాయింపులు తక్కువ చేశారు. ఈ బడ్జెట్ ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజలను చాలా నిరాశపరిచింది. గత బడ్జెట్లో పెట్టిన అంశాలను పూర్తిగా అమలు చేయలేదు. 8 మంది ఎంపీలను గెలిపించిన తెలంగాణ ప్రజలకు పంగనామాలు పెట్టారు. ఇది ముమ్మాటికి బిజెపి ప్రభుత్వ రాష్ట్రాలకే కేటాయింపులతో కూడిన బడ్జెట్ కైలాస్ శ్రీనివాస్ రావు అన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి

ఖమ్మం, ఫిబ్రవరి 1 ( వాయిస్ టుడే ): ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలో గల రంగనాయకుల గుట్ట నందు మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మార్కండేయ స్వామి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మనందరం సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని ఐకమత్యంతో ముందుకు సాగాలని వచ్చే సంవత్సరం వరకు మార్కండేయ స్వామి గుడి నిర్మాణం చేయటానికి కృషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ రుద్రగానీ ఉపేందర్ , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు , రిటైర్డ్ ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలు మరి కొండలరావు , యువజన విభాగా అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం , రచ్చ శీను , మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సునీత , వింజమూరు సంధ్యారాణి , పెంటి వెంకటేశ్వర్లు , పంతంగి అశోక్ , మరిపల్లి భాస్కర్ , భాను , మేక భీమయ్య మరియు భక్తులు అధిక సంఖలో పాల్గొన్నారు .

## గ్రీనరీ పెంపు, గార్డెనింగ్‌తో సరికొత్త రూపును సంతరించుకున్న కలెక్టరేట్

ఖమ్మం, ఫిబ్రవరి-1. ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక శ్రద్ధతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటులో భాగంగా పూలు, అలంకరణ, వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. కలెక్టరేట్ లోని ఫౌంటెన్ చుట్టూ, ఆవరణ చుట్టూరా అలంకరణ మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను కుండీలలో కార్యాలయం ముందు భాగంలో ఉంచడం



జరిగింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన గార్డెనింగ్ లో, పూల కుండీలలో కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచేలా పోయిన్సెట్టియా రెడ్, మినీ ఇగ్జొర, టోపియరీ - ఫికస్ బ్లాక్, అరెకా పామ్, సైకస్, పెన్సిల్ పెయిన్, హెలికోనియా ఆరంజ్, కోలియస్ రెడ్, బ్లాకు ఏరాంతమం, దేనేలియ వేరిగేటేడ్, ట్యూబ్ రోజ్ -డబల్ ఫ్లవర్, ట్యూబ్ రోజ్ సింగిల్ ఫ్లవర్, లెమన్ గ్రాస్, క్రీపర్, ఆగ్లోనియ, చైనా బాక్స్, క్రైసాంతిమం, హైబ్రిడ్ రోజ్, రాయల్ పామ్, గోల్డెన్ దురంత, రాదర్ మాచెర వంటి రకాల దాదాపు 12 వేలకు పైగా మొక్కలను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ భవనం మధ్యలో అందమైన ఆకృతిలో పచ్చిక పూల మొక్కలను ఫౌంటేన్ చుట్టూ అద్భుతంగా నాటడం జరిగింది. ఈ గార్డెన్ తో జిల్లా కలెక్టరేట్ సరికొత్త రూపును సంతరించుకుంది. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద గార్డెనింగ్ తో పాటు కలెక్టర్ ఛాంబర్ ప్రక్కన, ప్రవేశం దగ్గర, కార్యాలయాల వద్ద కుండీలలో మొక్కలను అధికారులు ఏర్పాటు చేశారు.



## లక్ష డబ్బులు వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఫిబ్రవరి 1 : ఈనెల 7న హైదరాబాద్లో జరిగే ఎమ్మార్పీఎస్ మహాసభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఈనెల 7న మందకృష్ణ మాదిగ తలపెట్టిన చాలా హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ప్రతి గ్రామం నుండి వందలాది మంది తరలి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సేస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, కత్తెరపాక కొండయ్య,మాజీ ఎంపిటిసి అక్కనపల్లి ఉపేందర్, అక్కనపల్లి కరుణాకర్, కత్తెరపాక రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్ యూనియన్ బాధిత కుటుంబానికి సహాయం

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి1: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ సభ్యుడు శ్రీరామ్ సాగర్ అనారోగ్యంతో చనిపోవడంతో సంఘం సభ్యుడైనందువలన సంఘం తరపున ఆయన భార్యకు పదిహేను వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఏశమేని గణేష్,ఉపాధ్యక్షులు జనగాం రమేష్,బిజనపెల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి చౌదరి శివ,కోశాధికారి మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శి కాత వినయ్, డప్పు శ్రీను,రైటర్ అంకమల్ల మహేష్,మొండెద్దుల అనిల్, మారంపల్లి రాజశేఖర్,ఎరుబోతుల రాజు,కాతా వినయ్,భజరంగ్ తాడస్,నక్క అజయ్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమం



కామారెడ్డి జిల్లా : కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 1: సమాచార హక్కు చట్ట ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా సభ్యులకు మరియు విద్యార్థులకు సామాన్యులకు రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ తెలియజేయునది ఏమనగా తేదీ %ూ%3-02- 2025 నాడు ఉదయం 11 గంటలకు కామారెడ్డి పట్టణంలోని సమాచార హక్కు చట్టం అవగాహనా సదస్సు నీ రవైంచడం జరుగుతున్నది పరిరక్షణ కమిటీ,విద్యానగర్ కాలనీ ప్రాంతీయ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 ఉచిత శిక్షణ తరగతులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.రాజన్న గారి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర డైరెక్టర్ వీ. ూా. సలీం తెలిపారు. ఈ సందర్భంగా సహచట పరిరక్షణ కమిటీ సభ్యులు, యాక్టివిస్టులు అందరూ ఉదయం 11 గంటలకు హాజరై ఇట్టి ఉచిత శిక్షణ తరగతులను విజయవంతం చేయగలరని కోరుతున్నాము. మరింత సమాచారం కోసం జోనల్ అధ్యక్షులు సిర్నపల్లి ప్రదీప్ కుమార్ గారిని సంప్రదించవలసిందిగా కోరుతున్నాము. ఈ సందర్భంగా సభ్యులకు ఐ.డి. కార్డుల పంపిణీ మరియు ప్రశంస పత్రాలను కూడా అందజేయడం జరుగుతున్నది.

## జిల్లాకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్

### బడ్జెట్ సవరణ కోసం ఎమ్మెల్యే బిజెపి జిల్లా నాయకత్వం ప్రయత్నించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్లో కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపింది. ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారు ప్రవేశపెట్టిన రూ:50,65,345 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా అభివృద్ధి పట్ల బిజెపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించి బిజెపి పార్టీకి ఒక ఎమ్మెల్యే ని గెలిపించి ఇచ్చిన కామారెడ్డి నీ మాత్రం విస్మరించారని ఇది కామారెడ్డి ప్రజలను అవమానించడమేనని ఆయన అన్నారు అలాగే మధ్యతరగతి జీవులకు ఉపశమనం కలిగించే ఇన్కమ్ టాక్స్ లిమిట్స్ ని 15 లక్షలకు పెంచాల్సి ఉండిందని కామారెడ్డి ప్రజలకు అత్యవసరమైన రెండు రైల్వే గేట్ల వద్ద నిర్మాణానికి నిధులు అత్యవసరమని గుర్తించాల్సి ఉండిందని ఆయన అన్నారు ఇప్పటికైనా కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## భార్య కూతురు అదృశ్యం

### పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త




రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామంలో తల్లీ కూతురు కలిసి అమ్మగారింటికి వెళ్తున్నానని చెప్పి కనపడకుండా పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన బిట్ల మల్లేశం భార్య స్రవంతి, కూతురు శ్రీ మోక్ష తో కలిసి ఈ నెల 28న తమ అమ్మగారింటికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిందని కాగా అక్కడికి రాలేదని వారు చెప్పడంతో ఇరుగుపొరుగు వారింట్లో అడిగిన సమాచారం లభించకపోవడంతో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 2 ఫిబ్రవరి 2025

# వర్గీకరణను అడ్డుకుంటే సహించం...

## దప్పు వాయిద్యాలతో భారీ ర్యాలీ....

## వర్గీకరణ వ్యతిరేకులకు గిద్దె గళం రామనర్సయ్య హెచ్చరిక



ముదిగొండ మండలం ఫిబ్రవరి 1 వాయిస్ టుడే : ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా అడ్డుకుంటే సహించబోమని ప్రజా కళాకారులు గిద్దె గళం రామనర్సయ్య అన్నారు. వర్గీకరణ వ్యతిరేకులను ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న హైదరాబాద్ మహానగరంలో లక్షల డప్పుల, వేల గొంతుల కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముదిగొండలో శనివారం రాత్రి డప్పు వాయిద్యాలతో మహా ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సభలో గిద్దె రామనరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గత సంవత్సరం ఆగస్టులో తీర్పు తీర్పునిచ్చిందన్నారు ఈ తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. మరో పక్క మాల సోదరులు ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా అడ్డుకుంటూ ఆటంకాలు కల్పిస్తున్నారని. ఎన్ని ఆటంకాలు కల్పించిన ఎస్సీ వర్గీకరణను అమలు చేసేంతవరకు ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల పోరాటానికి యావత్తు దేశం మొత్తం జేజేలు పలికారన్నారు. 30 సంవత్సరాల మందకృష్ణ మాదిగ పోరాట చరిత్ర మాదిగ,మాదిగ ఉప కులాలకు తరతరాల భవిష్యత్తు అందిస్తుందన్నారు. ఈనెల 7న హైదరాబాదు నగరంలో జరిగే లక్షల డబ్బుల కార్యక్రమానికి మాదిగ జాతితోపాటు, సమాజంలో ఉన్న సబ్బండవర్గాల ప్రజలు మద్దతు ప్రకటించి, డప్పులతో కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరయ్యి మందకృష్ణ మాదిక్కు అండగా ఉంటామని చెప్పారన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశము న్యాయబద్ధమైందని,యావత్తు జాతి కుల,మతాలకతీతంగా హాజరుకానున్నారని ఆయన చెప్పారు. లక్ష డప్పుల, వేల గొంతుల కార్యక్రమం ప్రపంచ చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. మంద కృష్ణ మాదిగ పిలుపును అందుకొని ఏడో తారీఖున హైదరాబాదు మహానగరానికి భారీ సంఖ్యలో తరలివచ్చి లక్ష డప్పుల, వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు ముదిగొండలో భారీ సంఖ్యలో సంస్కృతిక భారీ ప్రదర్శన,సభను నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకులనుతోపాటు, కార్యకర్తలను గిద్దె రామనరసయ్య అభినందించారు. అనంతరం గిద్ద గళం రామనర్సయ్య,పమ్మి రవిబాబు ఆధ్వర్యంలో ఆటపాటతో ధూంధాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ,జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి,మండల ఇన్చార్జి నూకల నాగేశ్వరరావు,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ ఎల్ భద్రం,జిల్లా నాయకులు నందిగామ రాజ్ కుమార్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు,కట్టకూరు సురేష్,అడపా నాగేంద్రబాబు,ఇరుకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను మరో సారి నిరాశపరిచిన బడ్జెట్

### బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 01:: పార్లమెంట్ లో వరుసగా 8వ సారి జాతీయ బడ్జెట్ (కేంద్ర బడ్జెట్)ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ కు బి ఆర్ ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, ఈ ఆర్థిక (2025-26) సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 50 లక్షల 65వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టినా ఇందులో తెలంగాణకు ఒక పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని,ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల్ని మరోసారి తీవ్ర నిరాశపర్చిందని అయన అన్నారు .అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు వరాల జల్లు కురిపించారని,బీహార్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటును ప్రకటించి, తెలంగాణలోని వరంగల్ (మామునూర్) ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ, కొత్తగూడెం, ఆదిలాబాద్ లలో విమానాశ్రయాలను గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు .వీటి విషయమై పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడును స్వయంగా కలిసి వినతిపత్రమిచ్చి కోరడం జరిగిందని,అయినా కూడా ఈ విమానాశ్రయాల ఏర్పాటు గురించి బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం అన్యాయమన్నారు .పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్ట్ కు జాతీయ హోదానిచ్చి నిధులు కేటాయించాలనే తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ ను పెడచెవిన పెట్టడం శోచనీయమని,బీఆర్ఎస్ కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్న బయ్యారం ఉక్కు కర్మాగారం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (%××వీ%), మరికొన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (%×××ు%)లు,సైనిక్ స్కూల్స్,కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలల ఏర్పాటు ప్రస్తావనే లేకపోవడం బాధాకరమని,ఈ బడ్జెట్ లో రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చి మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పించడం సంతోషకరమని,నిర్మలమ్మకు తెలంగాణతో సత్సంబంధాలు ఉండి కూడా బడ్జెట్ లో ఈ విధంగా వివక్ష చూపడం తీవ్ర విచారకరమని అయన అన్నారు



## రంగశాయిపేటలో ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 01 : నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గ్రామ దేవత బొడ్రాయి ప్రథమ వార్షిక మహోత్సవ%శీ% శనివారం వైభవంగా జరిగింది. ఉత్సవ కన్వీనర్లు గుండు పూర్ణచందర్, కొల్లూరి యోగ నంద్ , కేడల జనార్దన్ లు ప్రథమ వార్షిక ఉత్సవాలను కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్) మరియు ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రంగశాయిపేటలోని నెహ్రూ కూడలి వద్ద మరియు రామాలయం వద్ద గల బొడ్రాయిలకు ఉదయం 6 గం.ల నుండి రాత్రి వరకు మహిళలు జలాభిషేకం చేయడానికి బారులు తీరారు. అనంతరం దంపతులచే గ్రామ పురోహితులు హోమ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పురోహితులు వెలిదే నరసింహమూర్తి, వెలిదే ప్రభాకర శాస్త్రి, వెలిదే భార్గవ శర్మ, వెలిదే ప్రదీప్ శాస్త్రి ఆధ్వర్యంలో బొడ్రాయి దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, ప్రజల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆరవ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు గుండు పూర్ణచందర్, కొల్లూరు యోగానంద్, కేడల జనార్దన్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, శేర్ల అనిల్ కుమార్, కర్నె రవీందర్, తాళ్లపల్లి అర్జున్ గౌడ్, మంతని సునీత, బజ్జూరి వీరేశం, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ

### ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

### బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి

### దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

### కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి

### వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 01: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం నాడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని వరంగల్ బిజెపి అధ్యక్షులు గంటా రవికుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై అయన మాట్లాడుతూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమని, తెలంగాణ ప్రజలకు ఈ బడ్జెట్ వరమని,ఈ బడ్జెట్ తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవుతుందని, గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని అయన అన్నారు. తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం ఉందని, కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలనీ అన్నారు. అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం గొప్ప కార్యమని అన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉందని,పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన, అలాగే మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు.ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్యఅని,గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదని అన్నారు. అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయమని,ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలనీ, బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిదని,తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముందని పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని అన్నారు . ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని, తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందని కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందని అన్నారు .

ఈ బడ్జెట్ రైతులకు వరమని 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముందని,ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నని అయన అన్నారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయమని పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముందని అన్నారు. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామని, ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయమని, గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంధన్నారు పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్ననని మొత్తంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని మర్చబోతుందని, దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా... దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదని అయన అన్నారు.



## వేసవి విద్యుత్ డిమాండ్ మేరకు థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి

### రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా జరగాలి

### 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి

### నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలి

### సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 1: పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తోండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. కర్ణాటక పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని, అలాగే సింగరేణి తో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని, అలాగే ప్రతీ కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత, రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. సమావేశంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(సీపీపీ మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలు పాల్గొన్నారు.

## క్షేమంగా ఇంటికి చేరుకున్న కుంభమేళాలో తప్పిపోయిన మహిళలు



జగిత్యాల్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1: జగిత్యాల్ పట్టణంలోని విద్యానగర్ కు చెందిన 55 ఏళ్ల నర్సవ్వ,కొత్త వాడకు చెందిన రాజవ్వ ఈ నెల 29న ప్రయగ్ రాజ్ లోని కుంభమేళా కు తమ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్ళారు. కుంభమేళాలో కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అయితే వీరిద్దరూ శనివారం జగిత్యాలకు చేరుకోవడంతో... కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు..

## ప్రభుత్వానికి తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు

TGPA

జమ్మికుంట ఫిబ్రవరి 1 (వాయు టుడే): తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకులాల్లో 5, 6, 7, 8, 9 తరగతుల ప్రవేశం శనివారంతో ముగియగా టి జి పి ఏ రాష్ట్ర కమిటి అభ్యర్తన మేరకు ప్రభుత్వం మరొక 5 రోజులు పోడిగించడం జరిగినది. ఇందుకు గాను బడుగు బలహీన వర్గాల పిల్లలకు మరింత అవకాశం ఇచ్చిన ప్రభుత్వానికి మరియు గురుకులాల కార్యదర్శులకు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు ఆంబాల ప్రభాకర్(ప్రభు), ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, జిల్లా ఇంచార్జీ సిలుముల సంజీవ్, జిల్లా నాయకులు సుంచు మల్లేశం, కాల్వకుమార్, మెరుగు తిరుపతి, గుండేటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




## బాలల హక్కులను పరిరక్షించాలి

### జిల్లా వైద్యాధికారి మురళీధర్

తొర్రూరు, ఫిబ్రవరి 1 వాయిస్ టుడే :బాలల హక్కులను ప్రతి ఒక్కరూ పరిరక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో 'బాలల భద్రత- సామాజిక బాధ్యత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి అధ్యక్షత వహించగా తస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తో కలిసి డిఎంహెచ్ఓ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బాలలతో పని చేయించకుండా వారు చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు కృషి చేయాలి అన్నారు. బాల్యం బలంగా, ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... బాలలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలలు కార్మికు లుగా మారుతున్నారని, అటువంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూ లించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్, మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.